జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 31 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 3

- హామీలు అమలు చేయాల్సిన పాలక పక్షం విస్మరిస్తుంది
- ప్రశ్నించాల్సిన ప్రతి పక్ష నాయకుడు మౌనంగా ఉంటు న్నాడు
- పూరీ గుడిసెలో పుట్టిన బిడ్డగా వారికి అండగా నిలుస్తా
- సెప్టెంబర్ 9న వికలాంగుల మహాగర్జన విజయవంతం చేయండి
- సన్నాహక సమావేశంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ



# పెన్షన్లు పెంచకుంటే... తాడోపేడో తేల్చుకుంటాం...

**బోనకల్,ఆగస్టు 30,(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో వికలాంగులకు,వృద్ధులకు,వితంతువులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచకపోతే తాడోపేడో తేల్చుకుంటామని పద్మశ్రీ అవార్డు గ్రహీత,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల కేంద్రంలో శనివారం ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా పెన్షన్ల పెంపు అమలుకు పోరాటం చేస్తామని వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేయడం లేదని, పాత పెన్షన్లను పెంచడం లేదని మండిపడ్డారు. పెన్షన్ల పెంపు కోసం సెప్టెంబర్ 9న హైదరాబాద్ లో మహాసభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.దీంతోపాటు 25 డిమాండ్లు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్లు పెంచకపోవడం సిగ్గుచేటన్నారు. సమాజంలోని బలహీన వర్గాలకు,ముఖ్యంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, గిరిజనులు, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు ఆర్థిక భరోసా కల్పించడం ఈ పథకం ఉద్దేశం అన్నారు,అంతక ముందు నుంచే పెన్షన్ సౌకర్యం ఉన్నప్పటికీ

మిగతా 2 లో...

# ఎంబీబీఎస్ సీటు సాధించిన వింజమూరి మాధురి

## అభినందించిన డీఎం రాజ్యలక్ష్మి



**సత్తుపల్లి ఆగస్టు30(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి ఆర్టీసీ డిపోకు చెందిన సేఫ్టీ డ్రైవింగ్ ఇనస్ట్రక్టర్ వింజమూరి ప్రభాకర్, కవిత దంపతుల కుమార్తె మాధురి ఎంబీబీఎస్ లో సీటు సాధించారు. ఈ సందర్భంగా సత్తుపల్లిలో ఆర్టీసీ డీఎం రాజ్యలక్ష్మి ఆమె కార్యాలయంలో శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాధురిని

మిగతా 2 లో...

# పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు యూరియా పంపిణీ

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- పాలేరు నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ప్యాక్స్ సెంటర్ లు, సబ్ సెంటర్ ల ద్వారా మాత్రమే యూరియా పంపిణీకి ఏర్పాట్లు
- పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ ద్వారా యూరియా పంపిణీ పైలెట్ ప్రాజెక్టుపై సమీక్షించిన అదనపు కలెక్టర్



**నేలకొండపల్లి, ప్రజాజ్యోతి :** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి ప్యాక్స్ కేంద్రాలు,ఉప కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు యూరియా పంపిణీకి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్,పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ ద్వారా

మిగతా 2 లో...

## ఎంబీబీఎస్ సీటు సాధించిన వింజమూరి మాధురి

(మొదటి పేజీ తరువాయి...)
ఆదర్శంగా తీసుకుని యువత ఉన్నతంగా రాణించాలని, ఒక ఆర్టీసీ ఎంప్లాయ్ కూతురు డాక్టర్ అవ్వటం ఆనందకరము అని అన్నారు.తన కూతురు ఎంబిబిఎస్ సాధించడానికి నిరంతరం కృషిచేసిన తల్లిదండ్రులను ఈ సందర్భంగా డిపో మేనేజర్ ప్రత్యేకంగా అభినందించారు.రాజమండ్రిలోని జీఎస్ఎల్ కళాశాలలో సీటు సాధించిన మాధురి మాట్లాడుతూ తాను సీటు సాధించడం పట్ల కృషి చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ ఎస్.సాహితీ, డీఐ వింజమూరి ప్రభాకర్, వీబీఓ కిన్నెర ఆనందరావు తదితరులు ఉన్నారు.

## నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం డ్రై మిషన్ ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు.



**ప్రజా జ్యోతి నేలకొండపల్లి** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ లో ప్యాడీ డ్రైయర్,ప్యాడీ క్లినర్ పై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ. వానాకాలంలో రైతులు వడ్లను ఎండబెట్టం కోసం ఇబ్బందులు పడకుండా డ్రై మిషన్ ద్వారా పచ్చి ధాన్యాన్ని త్వరగా డ్రై చేసుకోవచ్చు అని రైతు సోదర్లు కు వివరించ్చినారు. రైతు సోదరల కోసం మన తెలంగాణ రెవిన్యూ,గృహ నిర్మాణం మరియు సమాచార,శాఖ,మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతో ఈ డ్రై మిషన్ ను ఏర్పాటు చేయటం,జరిగింది,అని,అన్నారు.రైతులు ఈ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏడి ఎం హాలీమ్,సివిల్ సప్లయి ఆర్ ఐ శ్రీలత,మార్కెట్ కమిటీ కార్యదర్శి,మార్కెట్ సూపర్వైజర్,ఏవో రాధా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు మార్కెట్ డైరెక్టర్లు కుక్కల,హనుమంతరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్లు పెంచకుంటే తాడోపేడో తేల్చుకుంటాం..

(మొదటి పేజీ తరువాయి...)
తక్కువగా లబ్ధి పొందేవారనీ,ప్రారంభంలో వృద్ధులు,వితంతువులు రూ.200 నుంచి రూ.1000, దివ్యాంగులకు నెలకు రూ.500 నుంచి రూ.1500 వరకు పెంచారని రెండోసారి 2019 సంవత్సరంలో వృద్ధులు, వితంతువులకు రూ.1000 నుంచి రూ. 2000 వరకు.. దివ్యాంగులు రూ.1500 నుంచి రూ.3000 వరకు ఎమ్మార్పీఎస్ పోరాటంతో పెంచారన్నారన్నారు,ఇక 2023 సంవత్సరంలో అన్ని పార్టీల వారు దివ్యాంగులకు రూ.3000 నుంచి రూ.4000 వేలకు పెంచారని,వృద్ధులు,వితంతువులకు రూ.2000 నుంచి రూ.4000 వరకు పెంచుతామని ప్రకటన చేశారు కానీ ఆ హామీ అమలు కాలేదన్నారు, తమ ప్రభుత్వం వస్తే అమలు చేస్తామని అంతే కాకుండా దివ్యాంగులకు ఏకంగా రూ.6 వేలు ఇస్తామని చెప్పిన ఆనాటి పీసీసీ అధ్యక్షులు ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ ఊసేలేకుండా పోయిందని వెంటనే పెన్షన్ల పెంపు జరగాలని మంద కృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు. ప్రస్తుతం 45 లక్షల మంది మిషన్ లబ్ధిదారులు కొత్తగా మరో 10 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని,మొత్తం సుమారుగా రాష్ట్రంలో 55 లక్షల పేద కుటుంబాల వారు ఉన్నారని గుర్తుచేశారు.పక్క తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో సీఎం చంద్రబాబు నాయుడు వచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచడం జరిగిందని, ఆయన శిష్యుడైన రేవంత్ రెడ్డి ఆయన్ని చూసి నేర్చుకోవాలని చురకలంటించారు.ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు మరో శిష్యుడు కెసిఆర్ ఇప్పటి వరకు అసెంబ్లీకి పోయిన దాఖలాలు లేవని ఘడిలో పుట్టిన నాయకుడు ఇప్పుడు ఘడికే పరిమితమయ్యాడని ఎద్దేవా చేశారు,75 నియోజకవర్గ సన్నాహాక సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.పెన్షన్ల పెంపు కోసం రాజీలేని పోరాటం చేస్తామని హెచ్చరించారు. సెప్టెంబర్ 9న హైదరాబాదులో నిర్వహించే సమావేశం కంటే ముందే పెన్షన్ల పెంపు ఈ ప్రభుత్వం ప్రకటించాలని లేనియెడల పెద్ద ఎత్తున వికలాంగుల మహాగర్జన చేస్తామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు,వికలాంగులు, వ ృద్దులు, విత ంతువులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు యూరియా పంపిణీ

(మొదటి పేజీ తరువాయి...)
యూరియా పంపిణీ పైలెట్ ప్రాజెక్టుపై సంబంధిత అధికారులతో శనివారం సాయంత్రం సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ మంత్రివర్యుల ఆదేశాల మేరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద పాలేరు నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మాత్రమే ఈ సీజన్ లో రైతులకు యూరియా పంపిణీ చేయాలని,ప్రైవేట్ డీలర్లకు కేటాయింపులు ఉండవని అదనపు కలెక్టర్ తెలిపారు.రాబోయే మంగళవారం నుంచి ప్యాక్స్ కేంద్రాలు,ప్యాక్స్ ఉప కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ ప్రారంభించాలని అదనపు కలెక్టర్ అన్నారు. పాలేరు నియోజకవర్గం పరిధిలో ప్రతి 2500 ఎకరాల భూ విస్తీర్ణానికి ప్యాక్స్ ద్వారా రైతులకు యూరియా అందించడం జరుగుతుందని,పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే వున్న ప్యాక్స్ కేంద్రాలకు అదనంగా 34 ఉప కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,వీటికి వ్యవసాయ విస్తరణ అధికారులను ఇంచార్జి లుగా నియమించామని అన్నారు.ఉప కేంద్రాల నిర్వహణకు అవసరమైన ఈ,పాస్,యంత్రాలు,లైసెన్సులు త్వరగా అందేలా జిల్లా వ్యవసాయ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి సబ్ సెంటర్ కు అవసరం మేరకు యూరియా స్టాక్ ప్రత్యేక వాహనాల్లో చేరేలా మార్క్ ఫెడ్ మేనేజర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ప్యాక్స్ పరిధిలో కేటాయించిన రూట్ అధికారి స్టాక్ సంబంధిత సెంటర్ కు చేరేలా పర్యవే



క్షించాలని అన్నారు. యూరియా విక్రయాల సమయంలో స్టాక్ రిజిస్టర్, సేల్ రిజిస్టర్ నిర్వహణ,ఈ పాస్ యంత్రాల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతుల ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం పరిశీలించి యూరియా ఇవ్వాలని అదనపు కలెక్టర్ తెలిపారు.యూరియా బ్యాగ్ అమ్మిన తర్వాత వచ్చిన డబ్బును సంబంధిత ప్యాక్స్ సీఈఓ కు అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్,రెవెన్యూ, వ్యవసాయ,ఇతర శాఖల నుంచి ఉప కేంద్రాల నిర్వహణ కు అవసరమైన సిబ్బందిని డిప్యూటేషన్ పై తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ చేసే ప్యాక్స్ సెంటర్ ల వద్ద, యూరియా తరలింపు ప్రక్రియలో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు వీలుగా ఉప కేంద్రాలకు తాత్కాలిక ప్రాతిపదికన లైసెన్స్ లను జారీ చేశామని అన్నారు. సబ్ సెంటర్ కు వచ్చే యూరియా స్టాక్ వచ్చిన రోజే రైతులకు పంపిణీ చేయాల్సి ఉంటుందని అన్నారు.యూరియా స్టాక్ వచ్చిన రోజు సిబ్బంది మొత్తం అందుబాటులో ఉంటూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా పంపిణీ అంశం ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుందని,పాలేరు నియోజకవర్గం పరిధిలో యూరియా పంపిణీ అంశం ప్రత్యక్షంగా రెవెన్యూ శాఖ మంత్రివర్యులు,జిల్లా కలెక్టర్ లు పర్యవేక్షిస్తారని, ఎటువంటి అక్రమాలు, అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. యూరియా పంపిణీ ఉపకేంద్రాల ఏర్పాటు పై రైతులకు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.భారీ క్యూ లైన్ ల అవసరం లేకుండా ఏ సమయంలో వచ్చి ఎరువులు తీసుకోవాలో రైతులకు నిర్దిష్ట సమాచారం తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య,పాలేరు నియోజక వర్గ ప్రత్యేక అధికారి రమేష్,అసిస్టెంట్ కో ఆపరేటివ్ రిజిస్ట్రార్ అన్వర్,కూసుమంచి ఏడిఏ ఎం.సతీష్,ఏ ఓ టెక్నికల్ ఎస్.పవన్ కుమార్, ఎంపిఈఓలు,ఎంపిడిఓలు, ఎంఏఓలు,డిటిలు, ఆర్ఐలు,ఎంపిఓలు., ఇరిగేషన్ ఏఈ లు,ఏఈఓ., విఏఓ.పంచాయతీ సెక్రటరీలు,సొసైటీ సీఈఓలు,సొసైటీ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను వెంటనే అప్పగించాలి

- ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు
- జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను పరిశీలించిన జర్నలిస్టుల బృందం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23.02 ఎకరాల ఇళ్ల స్థలాలను ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు అప్పగించాలని,క్యాబినెట్ ఆమోదం పొంది, జీవో జారీ చేసి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇంతవరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించలేకపోవడం బాధాకరమని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు.ఖమ్మం లోని ఎస్ ఆర్ గార్డెన్ సమీపంలోని ఎన్ఎస్ పి కాల్వకట్టపై జర్నలిస్టులకు 23.02 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల ఆస్థలంలోని కొంత భాగంలో అధికారులు ఫెన్సింగ్ చేసి మొక్కలను నాటారు. కొందరు అక్రమార్కులు గుట్టు చప్పుడు కాకుండా విలువైన గ్రావెల్స్ ను తరలిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జర్నలిస్టుల బృందం శనివారం జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలను పరిశీలించారు.అనేక అడ్డంకులు సృష్టిస్తూ జర్నలిస్టుల స్థలాలను సైతం ఇతరులకు కట్టబెట్టే వ్యవహారాన్ని తక్షణమే విరమించుకోవాలని,కాలయాపన చేయకుండా స్థానిక సంస్థలు ఎన్నికల కంటే ముందే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలను అప్పగించాలని రమేష్ బాబు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి జర్నలిస్టులు అంతా ఐక్యంగా కలిసి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి,ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సాక్షి సబ్ ఎడిటర్ అచ్చిరెడ్డి, నమస్తే తెలంగాణ సబ్ ఎడిటర్లు సముద్రాల శ్రీధర్, ఎస్ కే జానీ, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, జర్నలిస్టు నేతలు పి. పానకాలరావు, ఉల్లోజు రమేష్, వెంకటరెడ్డి, ఐ న్యూస్ బ్యూరో కే .నాగేశ్వరరావు, మోహన్, గోవింద్, అప్పారావు, ఎస్ డి యాదగిరి, రోజా, ప్రైమ్ 9 సాయి, పులి శ్రీను, పెంటి వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# డిప్యూటీ డెమో సాంబశివ రెడ్డి ఉద్యోగ విరమణ

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి.కళావతి బాయి అభినందనలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో హెల్త్ అసిస్టెంట్ నుండి డిప్యూటీ డెమో వరకు 1986 నుండి దాదాపు 39 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో విధుల్ని నిర్వర్తించి శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో డిప్యూటీ డెమో గెజిటెడ్ హోదాలో రిటైర్ అవుతున్న సందర్భంగా సాంబశివ రెడ్డి ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.. బి. కళావతి బాయి అభినందించారు. మంచి ఉద్యోగిగా సేవలు అందించారని కొనియాడారు. వైద్య ఆరోగ్యశాఖ లోని అన్ని విభాగల్లో మంచి పట్టున్న అధికారి అని, మంచి వక్త అని,సమయ స్ఫూర్తి కలిగినవ్యక్తి అని, వారి పిల్లలు మంచి హోదాలో సెటిల్ అయ్యారని, శేష జీవితం బాగుండాలని, ఆరోగ్యంగా వుండి ఇంకా మంచి సామాజిక కార్యక్రమాల్లో భాగం పంచుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రామారావు, డి. పి హెచ్ న్ ఓ ఏ.ఓ. డా.మోతియా,డెమో సుబ్రహ్మణ్యం,స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్,యూనియన్ నాయకులు రమణ,సూపరింటెండెంట్ రాజేందర్,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కృషికి పట్టుదల తోడైతే విజయం మనసొంతం అవుతుంది

- డిస్ట్రిక్ట్ హెల్ప్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కరుణాకర్





**బోనకల్,ఆగస్టు 30,(ప్రజాజ్యోతి):** కృషికి పట్టుదల తోడైతే విజయం మన సొంతం అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదనీ కలలు కనడంలో తప్పులేదు.అది సాధించు కోవడంలోనే గొప్పతనం ఉంటుందని ఖమ్మం డిస్ట్రిక్ట్ హెల్ప్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కరుణాకర్ అన్నారు,శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇన్చార్జ్ ప్రిన్సిపల్ జోనతాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్ప్ ప్రోగ్రామ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ఈ సందర్భంగా కరుణాకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థిలు తయేక గోల్ ను నిర్ధారించుకోవాలని ఆగోలుకు అనుగుణంగా కష్టపడి క్రమశిక్షణతో ఆగోల్ ను రీచ్ కావాలని కోరారు,గోల్ కూడా చిన్న గోల్ నుంచి పెద్ద గోల్ కి వెళ్లే విధంగా దృఢ సంకల్పంతో విద్యార్థులు తయారీ కావాలని తెలియజేశారు.హరితహారంలో భాగంగా కళాశాలలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ అంతోటి తిరుపతి రావు,లైబ్రరీయన్ మోహన్ అధ్యాపకులు రాజేంద్ర కుమార్,లక్ష్మీకాంత,పద్మావతి,రామకృష్ణ,రాజేందర్,ప్రేమ్ కుమార్ రెడ్డి,ఎయుఎం కృష్ణ,ఆఫీస్ సిబ్బంది మదర్,జస్వంత్,బుజ్జమ్మ,అరుణ విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- విజయవంతంగా జరిగిన 148 సెర్ప్ ఉద్యోగుల బదిలీ
- సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక టి.టి.డి.సి. భవనంలో శనివారం జరిగిన సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి మార్గదర్శకాలు, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఖమ్మం జిల్లాలో సెర్ప్ ఉద్యోగుల బదిలీలు విజయవంతంగా పూర్తి చేసామని అన్నారు. జిల్లాలో 94 మంది యల్ 2, పది మంది యల్ 1, 44 మంది యం.యస్.సి.సి మొత్తం 148 మంది సెర్ప్ ఉద్యోగులను వారు కోరుకున్న స్థానంలో సీనియారిటీ బట్టి కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేయడం జరిగిందని అన్నారు. సెర్ప్ ఉద్యోగులు నూతన స్థానంలో ఉత్సాహంతో పనిచేసి వారికి కేటాయించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. సన్యాసయ్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిణి ఆర్. జయశ్రీ, డిపిఎం, ఏపీఎంలు, సెర్ప్ ఉద్యోగులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదానాన్ని ప్రారంభించిన కట్టా కృష్ణార్జునరావు





**తల్లాడ(వైరా), ఆగస్టు 30 (ప్రజా జ్యోతి ):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో రేచర్ల బజార్ ఆధ్వర్యంలో సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహానదానం కార్యక్రమాన్ని నిర్వహించారూ. మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో వేసర్ల బజారు నందు వేచి ఉన్న సిద్ధి వినాయక వత్వ కమిటీ రేచర్ల బ్రదర్స్ ఆధ్వర్యంలో వినాయక సమితి సందర్భంగా మహానదానం నిర్వహించారు. ఉదయం పూట దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులుకట్ల రంగారావు, మాజీ మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ సూతకం జయపాల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, మాజీ ఎంపీపీ కట్ట కృష్ణార్జున రావు, నంబూరి ఓంకార్ .కట్ల శ్రీకాంత్ అన్వర్ రేచర్ల బ్రదర్స్ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## మాచర్ల తిరుమలరావు పుట్టినరోజు వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఖమ్మం జిల్లా 44వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి జగదీష్ ముఖ్య అనుచరుడు మాచర్ల తిరుమల రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ ఆఫీస్ నందు నవ యువ నాయకులు డా తుమ్మల యుగేందర్ కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది . అలాగే బాబురావు పెట్రోల్ బంక్ అడ్డా వద్ద సీనియర్ పెయింటింగ్ మేస్త్రీలు మరియు వర్కర్ సోదరులు ఆధ్వర్యంలో కేకులు కట్ చేయించి శాలువాతో సన్మానాలు చేయడం జరిగింది. అలాగే బస్ డిపో రోడ్ లోని హాట్స్పాట్ కేఫ్ వద్ద వీరబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మాచర్ల తిరుమలరావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే పాండురంగాపురం వద్ద వరగాని రమేష్ మేడబోయిన రమేష్, పెయింటింగ్ మేస్త్రీల ఆధ్వర్యంలో విగ్నేశ్వర మండపం వద్ద శాలవాలతో సన్మానం చేసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే మాచర్ల తిరుమలరావు వద్ద పనిచేసే వర్కర్స్ తమ్ముళ్లు బస్ డిపో దగ్గర పది కిలోల కేక్ కట్ చేయించి శాలువాలతో సన్మానాలు చేయడం జరిగింది అలాగే వీధి వ్యాపారుల ప్రాంగణం నందు వీధి వ్యాపారస్తులు కేక్ కట్ చేయించి శాలువాలతో సన్మానాలు చేసి మాచర్ల తిరుమలరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో గుడిపూడి జగదీష్ మైనార్టీ నాయకులు పెయింటింగ్ మేస్త్రీలు వర్కర్స్ సోదరులు పాల్గొనడం జరిగింది.

## మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయం నందు నగరంలోని 16 వ డివిజన్ లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహ పథకం కింద ఇళ్ల పట్టాలను నగర మేయర్ పూనుకులు నీరజ ఉపమేయర్ ఫాతిమా జోహార రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ యుగంధర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ,పేదలకు గృహ స్వప్నం సాకారం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్హుడికి ఇల్లు అందే వరకు పథకం కొనసాగుతుందని తెలిపారు.లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ కి మంత్రి కి. డాక్టర్ యుగంధర్ కి.మేయర్ కి.ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ హనుమంతరావు 16 డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గండి మల్లయ్యకు నివాళులర్పించిన బొడ్డు వెంకటేశ్వరరావు



**తల్లాడ, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి ):** తన చిరకాల మిత్రుడు, మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా మండలం యల్లంపేట గ్రామానికి చెందిన గండి మల్లయ్య ఇటీవల మృతి చెందారు. శనివారం ఆయన దశదిన కర్మ యల్లంపేటలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు (బివిఆర్) హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు అమరగాని వెంకన్న, తదితరులు ఉన్నారు.